



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





## భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం | 16 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 5


# నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

*బూర్గంపాడు అక్టోబర్ 14 ప్రజా జ్యోతి*

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బూర్గంపహాడ్ మండల పర్యటనలో భాగంగా తాళ్ల గొమ్మూరు లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు అనంతరం ఐటిసి సిఎస్ఆర్ ద్వారా సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంగనవాడి భవనాన్ని ప్రారంభించారు. ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావు పేట శాసనసభ్యులుజారే ఆదినారాయణ ,డిసిసిబి చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ , మాజీ డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్యంపూడి కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ మహిముద్ ఖాన్, ఎంపీడీవో జమలారెడ్డి, మండల అధికారులు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# రక్తమోడిన... రహదారులు

జిల్లాలోని రహదారులు రక్తసిక్తం

డివైడర్ ని ఢీకొని ఇద్దరు మృతి

బస్సు గుద్దడంతో మరొకరు మృత్యువాత

రెండు ఘటనలు ఇందిరా కాలనీ వద్ద

చర్ల శివారులో మరో ఘటన

మైనర్ల చేతిలో అదుపుతప్పిన ద్విచక్ర వాహనం ఇసుక లారీని ఢీకొట్టడంతో ఇద్దరు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు

జిల్లాలోని రహదారులు ప్రమాదాల ఘటనలతో రక్త మోడుతున్నా యి. మంగళవారం ఒక్కరోజే జరిగిన వేరువేరు ప్రమాదాలలో ఐదుగురు మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాల య్యాయి. ఇందులో నలుగురు యువకులే కావడంతో.. బాధిత కుటుంబాలలో ఈ సంఘటనలు తీరని శోకాన్ని మిగిల్చింది. రహదారి ప్రమాదాలు జిల్లా వాసులను మరింత ఆందోళన కలిగి స్తున్నాయి. మితిమీరిన వేగం, నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలు నిండు ప్రాణాలను గాల్లో కలిపెస్తున్నాయి. మైనర్ల చేతిలో వాహనాలు ఇవ్వద్దని అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా తల్లితండ్రులు పెడచెవిన పెడుతున్నారు. వేగం హుషారు మత్తులో యువకులు చిత్తవుతూ.. మృత్యువుల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతున్నారు.

◆ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రజాజ్యోతి



# పంతులమ్మగా గృహిణి

భద్రాచలంకు చెందిన మహిళకు జాబ్

డీఎస్సీలో ప్రతిభ చాటిన నాగమణి

*భద్రాచలం, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*

ఓ గృహిణి పంతులమ్మగా మారింది. సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదని రుజువు చేసింది. డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో ఏకంగా జిల్లా 17 వర్యాంకునేకైవసం చేసుకుంది. అద్వితీయమైన ప్రతిభతో భద్రాచలంకు చెందిన ఈ మహిళ రికార్డ్ స్థాయిలో మార్కులు పొందింది. ఇంకేముంది ఓ ఇంటి గృహిణి పంతులమ్మగా రంగ ప్రవేశం చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. భద్రాచలం పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన సమీపంలో నివాసం ఉంటున్న జెట్టి నాగమణి ఈ ఏడాది నిర్వహించిన డీఎస్సీ ఉపాధ్యాయ ఎంపిక పరీక్ష ఫలితాల్లో తనదైన శైలిలో రాణించి టీచర్ ఉద్యోగానికి ఎంపికైంది. డీఎస్సీ 2024 డిస్టిక్ 17 వర్యాంకును కైవసం చేసుకోవడం గమనార్హం. మంగళవారం నిర్వహించిన కౌన్సిలింగ్ లో... దుమ్ముగూడెం మండలం శ్రీనగర్ కాలనీ ఎంపీపీఎస్ పాఠశాలలో ఎస్జీటీ టీచర్ గా పోస్టింగ్ వచ్చింది. చర్ల మండలం గుంపెనగుడం గ్రామానికి చెందిన నాగమణికి చిన్నప్పుడే వివాహం కావడంతో భద్రాచలంలో స్థిర నివాసం ఉంది. తన కుమారుడు సి డాట్ లో సైంటిస్టుగా పనిచేస్తుండగా, కుమార్తె ఉన్నత ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతోంది తన భర్త సహాయంతో... వివాహం జరిగిన తర్వాత కూడా విద్యను అభ్యసించినట్లు ఈ సందర్భంగా నాగమణి పేర్కొంది. 2012, 2017 డిఎస్సి లో కొద్ది మార్కుల తేడాతో ఉద్యోగాన్ని కోల్పోయానని ఈసారి ప్రణాళిక బద్ధంగా చదివి సాధించానని ఆనందోత్సవాల మధ్య వెల్లడించింది. గృహిణి పంతులమ్మగా మారటంపై నాగమణిని పలువురు ప్రశంసించారు.

## కాంగ్రెస్ పార్టీని మోయడం ఏంటి జన సమితి నాయకులపై టిఆర్ఎస్ కామెంట్

*గుండాల, అక్టోబర్ 15, ప్రజా జ్యోతి.*




తెలంగాణ రాష్ట్ర సమితి పేరు చెప్తూ కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని కాపాడుకోవడమేంటని టీజేఎస్ రాష్ట్ర నాయకులు గొప్పగాని శంకర్రావు టీజీఎస్ నాయకుడా కాంగ్రెస్ నాయకుల ప్రజలు తీర్చుకోలేక పోతున్నార ని టిఆర్ఎస్ పార్టీ గుండాల మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ ప్రకటనలో పేర్కొన్నారు కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ పదవి అప్పజెప్పడంతో సామాజిక తెలంగాణ వచ్చిన బ్రహ్మలో టీజేఎస్ నాయకులు ఉన్నట్లు కనిపిస్తుందని ఆరోపించారు హైడ్రా పేరుతో సామాజిక ప్రజలను ఇబ్బందులు పెడుతుంటే పట్టించుకోని టీజేఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కొనియాడడం విడ్డూరమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు రైతులకు రైతు భరోసా రైతుబంధు ఇవ్వని కాంగ్రెస్ ను కాంగ్రెస్ని మోస్తున్న టీజేఎస్ను ప్రజల గ్రామాన్నిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## ఇసుక లారీ డీ కొట్టిన ఇద్దరు యువకులు మృతి

ఒకరికి గాయాలు



*చర్ల, అక్టోబర్15, ప్రజా జ్యోతి:*

చర్ల మండలం సుబ్బంపేట గ్రామం శివర్లో బైక్ పై ముగ్గురు మైనర్ యువకులు వస్తు ఇసుక లారీ ఢీ కొని ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. ఒకరికి తీవ్రమైన గాయాలైయినవి. భద్రాచలం పెద్ద ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకొని ,సంఘటన స్థలానికి చేరుకున్న చర్ల మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు వర్మ ఆధ్వర్యంలో పోలీసు వారు దర్యాప్తు చేపట్టిన్నారు.





# రక్తమోడిన రహదారులు

జిల్లాలోని రహదారులు ప్రమాదాల ఘటనలతో రక్త మోడుతున్నాయి. మంగళవారం ఒక్కరోజే జరిగిన వేరు వేరు ప్రమాదాలలో ఐదుగురు మృతి చెందగా.. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో నలుగురు యువకులే కావడంతో.. బాధిత కుటుంబాలలో ఈ సంఘటనలు తీరని శోకాన్ని మిగిల్చింది. రహదారి ప్రమాదాలు జిల్లావాసులను మరింత ఆందోళనకలిగిస్తున్నాయి. మితిమీరిన వేగం, నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలు నిండు ప్రాణాలను గాల్లో కలిపెస్తున్నాయి. మైనర్ల చేతిలో వాహనాలు ఇవ్వద్దని అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా తల్లితండ్రులు పెడచెవిన పెడుతున్నారు. వేగం హుషారు మత్తులో యువకులు చిత్తవుతూ.. మృత్యువుల కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపుతున్నారు.

### పాల్వంచలో ముగ్గురు..

జిల్లాలోని పాల్వంచ మండలంలోని ఇందిరా కాలనీ వద్ద జాతీయ రహదారిపై జరిగిన వేరువేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. పాల్వంచ నుండి బూర్గంపాడు వైపుగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు అదుపుతప్పి డివైడర్ ను గుద్దుకోవడంతో సోడే. నరేష్ (35), సోడే. రవి (26) మృత్యువాత పడ్డారు. మృతి చెందిన ఇద్దరు వివాహితులే.. సోడే. నరేష్ – ఉమాదేవి దంపతులకు ఒక అమ్మాయి, అబ్బాయి. సోడే. రవి – వెంకటలక్ష్మిలకు సంతానం లేదు. మరణించిన వారు బూర్గంపాడు మండలం బుడ్డగూడెం వాసులుగా గుర్తింపు. గంట వ్యవధిలోనే అదే ప్రాంతంలో జరిగిన మరో ప్రమాదంలో నాగరాజు (50) బస్సు ఢీకొనడంతో మరణించాడు. నాగరాజుది పాల్వంచ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.

### చర్లలో ఇద్దరు..

చర్ల మండలం సుబ్బంపేట గ్రామ శివారులో జరిగిన ప్రమాదంలో చింతలపూడి రేవంత్ రాజ్, ఎంబడి మురళీ కృష్ణ మరో ఇద్దరు మృతి చెందగా.. షేక్ యాకుబ్ కు తీవ్ర గాయాలయ్యాయి. అయితే ఈ ముగ్గురు యువకులు మైనర్ గా తెలుస్తోంది. మండలకేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి అభ్యసిస్తున్నట్లు సమాచారం. అందరూ కలిసి ఒకే ద్విచక్రవాహనంపై వేగంగా వస్తూ ఇసుక లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు వెల్లడించారు. గాయాల పాలైన యాకుబ్ ను భద్రాచలం ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ మూడు వేరు వేరు ఘటనాలలో పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసును నమోదు చేశారు.

### ఆచరించని హెచ్చరికలు..

మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వడం, హెల్మెట్లు ధరించకపోవడం చట్టరిత్యా నేరమని జిల్లా పోలీస్ యంత్రాంగం పలుమార్లు హెచ్చరించిన..వాహనదారులు, తల్లిదండ్రులు మాత్రం ఈ హెచ్చరికను ఆచరించడం లేదు. విడుతల వారీగా స్పెషల్ క్యాంపియన్ నిర్వహిస్తూ తల్లిదండ్రులకు సూచనలు చేసిన ఫలితం లేకుండా పోతుంది. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు అనుకోకుండా జరిగే ప్రమాదాల నుండి హెల్మెట్ ప్రాణాలను రక్షిస్తుందని పోలీస్ శాఖ వివిధ రూపాల్లో తెలియపరుస్తున్న వాహనదారులు మాత్రం పేడచెవిన పెట్టడంతో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. అతివేగం ప్రమాదకరమని, మద్యం సేవించి వాహనం నడపడం మృత్యువునితో సాహసం చేయడమేనని చెబుతున్న.. వేగం హుషారు మత్తులో చక్ర విన్యాసాలు చేస్తున్నారు. దీంతో అనవసరంగా మృత్యువడిలో చేరి.. కుటుంబాలకు, తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలిస్తున్నారు. నేటి నుండైనా.. మనమందరం ఈ ప్రమాదాల నివారణ ప్రయాణంలో సరైన నియమాలు పాటిద్దాం.. పది కాలాలపాటు కొనసాగుదాం..

# డ్రై ఉసిరిలో పోషకాలు మెండు...



ఉసిరి ఆరోగ్యానికి మంచిదనే విషయం తెలిసిందే. కానీ ఎండు ఉసిరి వల్ల మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు అంటున్నారు. మధుమేహం సహా పలు ఇతర వ్యాధులకు సహజ నివారిణిగా పనిచేస్తుందని చెప్తున్నారు. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి పోషకాలు మెండుగా ఉండటంవల్ల శరీరానికి మేలు చేస్తుంది.

★ విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అయితే ఎండు ఉసిరిలో ఇది పుష్కలంగా లభిస్తుంది. ఇన్ఫెక్షన్ల బారి నుంచి కణాలు దెబ్బతినకుండా కాపాడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉండటంవల్ల గాయాల సమయంలో రక్తస్రావాన్ని అరికడుతుంది. యాసిడ్ రిఫ్లెక్స్ పని చేయడంవల్ల హార్ట్ బర్న్ సమస్యను తగ్గిస్తుంది. ఫైబర్ ఉన్నందున మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. ప్రేగుల ఆరోగ్యానికి కూడా మంచిది.

★ యాంటీ ఆక్సిడెంట్లకు మూలం కాబట్టి ఎండు ఉసిరి చిన్న వయస్సులోనే జుట్టు తెల్లబడకుండా అడ్డుకుంటుంది. అలాగే ఒత్తుగా, పొడవుగా పెరిగేందుకు సహాయపడుతుంది. చుండ్రు నివారణిగా పనిచేస్తుంది. ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ముఖంపై ముడతలు, మచ్చలు వంటి వృద్ధాప్య ఛాయలను నివారిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. స్మూతీస్, జ్యూస్ రూపంలో కూడా ఎండు ఉసిరిని తీసుకోవచ్చు. అలాగే పెరుగులో కలుపుకొని తాగవచ్చు. టాబ్లెట్స్ రూపంలోనూ లభిస్తాయి. అయితే అతిగా తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలకు దారితీయవచ్చు. కాబట్టి మితంగా తీసుకోవాలంటున్నారు నిపుణులు.

(వెబ్ సేకరణ)

# పాలను అతిగా వేడి చేస్తున్నారా...



మీరు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ ఒక గ్లాస్ పాలు తాగాలని డైటీషియన్లు సూచిస్తుంటారు. ఎందుకంటే వీటిలో పోషకాలు పుల్లుంగా ఉంటాయి. ముఖ్యంగా క్యాల్షియం కలిగి ఉన్నందున ఎముకలు దృఢంగా తయారవుతాయి. అందుకే చిన్న పిల్లలు మొదలుకొని పెద్దల వరకు పాలను, వాటి ఉత్పత్తులను ఆహారంలో భాగంగా ఉపయోగించుకోవాలని పోషకాహార నిపుణులు చెప్తుంటారు. ఇకపోతే యూజ్ చేయడానికి ముందు పాలను కాసేపు వేడిచేయడం సహజమే. అయితే ప్యాకెట్ పాలను మాత్రం ఎక్కువసేపు వేడిచేయడం మంచిది కాదంటున్నారు. డైటీషియన్లు. అలా చేస్తే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

★ ఆవులు, గేదెల నుంచి పితికిన పాలను నేరుగా తీసుకొచ్చినప్పుడు వాటిని తప్పకుండా వేడిచేశాకే వాడాలి. అలా చేయకుంటే అందులోని హానికారక బ్యాక్టీరియా చావదు. అయితే బయటమార్కెట్లో కొనే ప్యాకెట్ పాలను మాత్రం ఎక్కువ సేపు మరిగించకూడదు అంటున్నారు పోషకాహార నిపుణులు. ఎందుకంటే వీటిని ఆల్రెడీ పాశ్చరైజేషన్ చేశాకే ప్యాకింగ్ చేస్తారు. ముఖ్యంగా పచ్చి పాలలోని హానికారక బ్యాక్టీరియా నాశనం అయ్యేలా 71 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలవద్ద మరిగించి తిరిగి 0 డిగ్రీలవద్ద చల్లబరుస్తారు. ఆ తర్వాత ప్రాసెస్ చేసి ప్యాకింగ్ చేస్తారు.

★ ముందుగానే వేడిచేసి ప్యాక్ చేస్తారు కాబట్టి ప్యాకెట్ పాలలో అనారోగ్యాలకు కారణమయ్యే బ్యాక్టీరియా నాశనం అయి ఉంటుంది. కాబట్టి వాటిని ఉపయోగించే ముందు జస్ట్ గోరు వెచ్చగా వేడిచేసుకుంటే సరిపోతుందని నిపుణులు చెప్తున్నారు. అలా కాకుండా అధికంగా వేడిచేస్తే చేస్తే మాత్రం వాటిలోని విటమిన్ సి, విటమిన్ బి, ప్రోటీన్లు వంటి పోషకాలు నశిస్తాయని పోషకాహార నిపుణులు చెప్తున్నారు. (వెబ్ సేకరణ)

# నియోజకవర్గంలో మరో డయాలసిస్ కేంద్రం

**– నేడు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రారంభించనున్న ఎమ్మెల్యే**

**– డయాలసిస్ రోగులకు తీరనున్న కష్టాలు**

**– 40 లక్షల వ్యయంతో ఏర్పాటు**





*పాల్వంచ, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రి తోపాటు పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సిద్ధమైంది. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న పది మిషన్లు అందుబాటులో ఉండగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో రోగులు అత్యవసర డయాలసిస్ చేయించుకునేందుకు ఇల్లందు, భద్రాచలం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. రోగుల ఇబ్బందులకు గురి అవుతుండటంతో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వంతో చర్చించి డయాలసిస్ కేంద్రాన్ని సాధించిపెట్టారు. రూ. 40లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని బుధవారం కూనంనేని ప్రారంభించనున్నారు. దీంతో నియోజక వర్గంలో రెండు డయాలసిస్ కేంద్రాలు అందుబాటులోకి రానున్నాయి. డయాలసిస్ కేంద్రం ఏర్పాటులో ఎమ్మెల్యే తీసుకున్న చొరవకు రోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# క్రీడా ప్రాంగణాల్లో వసతులు ఏర్పాటు చేయాలి

**– క్రీడాశాఖ చైర్మన్ శివసేనా రెడ్డిని సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**






*పాల్వంచ, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:*

క్రీడా ప్రాంగణాల్లో అన్నీ విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు క్రీడా శాఖా చైర్మన్ ను కోరారు. తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటి చైర్మన్ కె.శివసేనారెడ్డి కొత్తగూడెం నియోజకవర్గం పర్యటన సందర్భంగా సిఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీలో చైర్మన్, అధికారులతో పాటు కొత్వాల పాల్గొన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసకాలనీ వద్ద గల క్రీడా ప్రాంగణంను క్రీడా చైర్మన్ సందర్శించారు. టెన్నిస్ కోర్టును, ఆర్చరీ కోర్టును పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల ఆయనను సన్మానించారు. ఈసందర్భంగా కొత్వాల మాట్లాడుతూ..పాల్వంచలో స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, వాకింగ్ ట్రాక్, 400 మీటర్ రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అన్నారు. యువతను క్రీడల వైపు మళ్ళించేలా ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు ఈ కార్యక్రమాల్లో జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం.పరంధామరెడ్డి, వై.వెంకటేశ్వర్లు, జి.యుగందర్ రెడ్డి, చీకటి కార్తీక్, కబీర్, అన్నం వెంకటేశ్వర్లు, కె.మహిధర్, కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సీఐ కు వినతి పత్రం అందజేత

**కార్మికుల సమస్యల పరిష్కారంలో ఎల్.ఎస్.ఎన్ కంపెనీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది..**



*టేకులపల్లి, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:*

ఇల్లందు ఏరియా కోయగూడెం ఓసి ఓబి కార్మికుల సమస్యలపై సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేతలో భాగంగా మంగళవారం టేకులపల్లి సిఐ సురేష్ కుమార్ వినతి పత్రం అందజేశారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఓబీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఎల్.ఎస్.ఎన్ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని టేకులపల్లి రాజకీయ కార్మిక ప్రజాసంఘాల జేఏసీ నాయకులు ఆరోపించారు. ఎల్.ఎస్.ఎన్ యాజమాన్యం కార్మికుల జీవితాలతో ఆటలాడుకుంటుందని ఆరోపించారు. వారికి రావలసిన వేతనం సకాలంలో ఇవ్వకుండా మానసిక వేదనకు గురి చేస్తున్నారని వారికి రావలసిన బోనసులు ఇవ్వకుండా తమగుప్పెట్లో ఉంచుకుంటున్నారని అదేవిధంగా జీతాలను సకాలంలో ఇవ్వడంలేదని అన్నారు. దీనితో కార్మికులు అయోమయాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏకార్మికుడైన జీతాల గురించి అడిగినా గాని, ఫుడ్ గురించి గానీ అడిగిన వారిని డ్యూటీ ఎలా ఆపాలని ఆలోచనలో ఉండి ఏదో ఒక చిన్న కారణంతో డ్యూటి ఆపేవారని జేఏసీ నాయకులు ఆరోపించారు. ఇలాంటి కక్షపూరితమైన కంపెనీలను మునుపెన్నడూ చూడలేదని వారు ఆరోపించారు. ఇలాంటి నిర్లక్ష్యపు కంపెనీలను గతంలో సింగరేణి యాజమాన్యం బ్లాక్ లిస్టులో పెట్టిందని అన్నారు . ఎల్.ఎస్.ఎన్ కంపెనీ నీ సింగరేణి యాజమాన్యం బ్లాక్ లిస్టులో పెట్టి కార్మికుల బాధల నుండి విముక్తి చేయాలని సింగరేణి యాజమాన్యంను ఉన్నతాధికారులను జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లక్కినేని సురేందర్రావు, డి.ప్రసాద్, ధర్మపురి వీరబ్రహ్మచారి, జరుపుల సుందర్, కల్తి వెంకటేశ్వర్లు, భూక్యదళ్ సింగ్, మాలోతు శివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ అసిస్టెంట్ పోస్టులు బీఈడీ విద్యార్థులతో భర్తీ చేయాలి



*చంద్రుగొండ, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*

రాబోయే డీఎస్సీ నోటిఫికేషన్ లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 100% బిఈడి విద్యార్థులతో భర్తీ చేయాలని డీఎస్సీ రాష్ట్ర విద్యార్థుల సంఘం అధ్యక్షులు భూక్య కుమార్ డిమాండ్ చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్జిటి ఉపాధ్యాయులకు ప్రమోషన్ ద్వారా 70% డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా 30 శాతం బీడీ అభ్యర్థులకు ఇవ్వటం ద్వారా అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రైమరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ సెకండరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ వేరు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించిన వినతి పత్రాలను ఎమ్మెల్సీ మల్లన్న కోదండరాం, రాష్ట్ర విద్యాశాఖ చైర్మన్ ఆకునూరి మురళి, బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యను కలిసి అందజేసినట్టు తెలిపారు. తొలిత బీడీ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేసి వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎస్ పాండు, ఉపాధ్యక్షులుగా ఆస్మా, కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీగా వి బాలరాజ్ ,జాయింట్ సెక్రెటరీగా అశోక్ చౌహాన్, సరస్వతి, ట్రెజరర్ గా వై ఎకాంబరం, కమిటీ సభ్యులుగా రాధిక, మౌనిక, లాలు, రఘువర్ధన్, చంద్రశేఖర్, కే సురేష్ ,గౌరవ అధ్యక్షులుగా నీలం వెంకటేషులను ఎన్నుకున్నట్టు తెలిపారు.

# జేఏసీ నాయకుల పోరాట ఫలితమే

**కార్మికుల ఖాతాలో రూ. 5000 బోనస్ జమ**



*టేకులపల్లి, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:*

కోయగూడెం ఎల్.ఎస్.ఎన్, ఓ బి కార్మికులకు సింగరేణి యాజమాన్యం ప్రకటించిన బోనస్ 5000 రూపాయలను తక్షణమే కార్మికుల ఖాతాలోజమ చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేసిన పోరాటాలా ఫలితమే 15వ తేదీన 5000 రూపాయలను ఎల్.ఎస్.ఎన్ యాజమాన్యం కార్మికుల ఖాతాలలో జమ చేసిందని జేఏసీ నాయకులు తెలిపారు. సింగరేణిలో అన్ని ఓబీలలో దసరా నాటికి సింగరేణి ప్రకటించిన బోనస్ 5వేల రూపాయలు కార్మికుల ఖాతాలలో జమ అయినప్పటికిని కోయగూడెం ఎల్.ఎస్.ఎన్,ఓ బి కార్మికుల ఖాతాలో జమ కాలేదు .ఇట్టి విషయంపై సింగరేణి ఉన్నత అధికారులకు వినతి పత్రాలు సమర్పిస్తూ ఆందోళన కార్యక్రమాన్ని జేఏసీ చేపట్టిందని జేఏసీ నాయకులు లక్కినేని సురేందర్ రావు .భూక్య దళ్సింగ్ . డి ప్రసాద్ .కల్తీ వెంకటేశ్వర్లు.ధర్మపురి వీర బ్రహ్మచారి .భూక్య హర్జా తెలిపారు. 100 మాస్టర్లు ఉన్న ప్రతీ కార్మికుడికి 5000 బోనస్ చెల్లించాలని ఎల్.ఎస్.ఎన్, ఓ బి కార్మికుల పూర్తి వివరాలను కార్మిక సంఘ నాయకులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.మొత్తం కార్మికుల వివరాలు నోటీసు బోర్డుపై ఉంచాలని జెఏసి నాయకులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఓబీ కార్మికుల సమస్యలపై జేఏసీ ఆధ్వర్యంలోజరిగే ఆందోళన కార్యక్రమాలలో ఓబి కార్మికులు ఐక్యంగా ఉద్యమించి సమస్యలు పరిష్కరించుకోవాలని జేఏసీ నాయకులు కోరారు.జేఏసీ కార్మికుల పక్షాన చిత్తశుద్ధితో పోరాడుతుందని తెలియజేశారు.

# పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన టిఎన్టియూసి,మిత్రపక్షాలు



*బూర్గంపాడు, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*

పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల నిమిత్తం బూర్గంపాడు మండలం సారపాక, తాళ్లగొమ్మూరు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కొరకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సారపాక పారిశ్రామిక ప్రాంతం కావడం వలన ఐటీసీ కర్మాగారంలో ఉపాధి పొందే అనేక మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉపయోగదాయకమైన అన్ని సదుపాయాలతో కూడిన ఈఎస్ఐ ఆసుపత్రి,అంబులెన్స్ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి , మిత్రపక్షాల అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు,బూర్గంపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి

## శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు

*భద్రాచలం, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాలను అందిపుచ్చుకొని ప్రతి ఆడబిడ్డ ఆత్మ గౌరవంతో జీవించాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు మంగళవారం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంద మంది పేద మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడు తూ దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ చైర్మన్ బివి రాజు జాతీయ ఉపాధ్యక్షురాలు కళ్యాణి ల ఆదే శానుసారం అనేక సేవా కార్యక్ర మాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పట్టణంలోని ఒంటరి , వెనుకబడిన మహిళల సమస్యలను దిశా కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మీ మాట్లాడుతూ దిశా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అనేక బహుమక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ప్రతి సంవత్సరం దసరాకి బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించి పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో దిశా ఆధ్వర్యంలో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించేందుకు జాతీయ చైర్మన్ బివి రాజు ఉపాధ్యక్షురాలు కళ్యాణి నేతృత్వంలో సిద్ధమవుతున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షురాలు స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన అభిమానం...

### పొంగులేటికి ఘన స్వాగతం పలికిన బంజర్ కాంగ్రెస్ శ్రేణులు



*బూర్గంపాడు, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*

మంగళవారం మండల పరిధిలోని సారపాక పట్టణం తాళ్ల గోమ్మూరు పంచాయతీలోని నూతన పంచాయతీ కార్యాలయం, నూతన అంగన్వాడి పాఠశాలను ప్రారంభించనున్న నేపథ్యంలో మండలానికి రావడంతో ముందుగా మోరంపల్లి బంజర సర్కిల్ వద్ద పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తులో చేరుకొని ఆయనకు ఘన స్వాగతం పలికారు. పూలదండల, శాలువలతో ఘనంగా సత్కారం చేశారు. మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీని ప్రత్యేకంగా పలకరించి కరచాలనం చేశారు అభిమానులు పెద్ద ఎత్తున రావడంతో ఒక్కసారిగా బంజర బస్టాండ్ సెంటర్ జై పొంగులేటి అంటూ నినాదాలు మిన్నంటాయి. పొంగులేటి రాకతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలతో సర్కిల్ జనసంద్రమైంది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.


## భద్రాద్రి లో గంజాయి పట్టివేత



*భద్రాచలం , అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*

భద్రాచలం పట్టణంలోని ఆర్ టి ఏ చెక్ పోస్ట్ నందు 12 కేజీల గంజాయి ను ఎక్సయిజ్ అధికారులు మంగళవారం పట్టుకున్నారు . ఎక్సయిజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు తనిఖీలు చేస్తున్న క్రమంలో ఇద్దరు అనుమానితులను తనిఖీ చేయగా వారివద్ద 12 కేజీల ఎండు గంజాయి ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకోని వారి వద్దనుండి గంజాయి తోపాటు హోండా ద్విచక్రవాహనం , సెల్ ఫోన్ స్వాధీనపర్చుకున్నట్లు ఎక్సయిజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు తెలిపారు

## రామయ్య సన్నిధిలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్



*భద్రాచలం , అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శివసేనారెడ్డికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో స్వామివారికి పూజలు నిర్వహించగా తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు శ్రీలక్ష్మీతాయారు అమ్మవారు, శ్రీఅభయాంజనేయస్వామివారి ఆలయాలను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బోగాల శ్రీనివాసరెడ్డి, సరేళ్ళ నరేష్ ,దొడ్డిపట్ల ,కోటేష్ అరికెల తిరుపతిరావు, జి.వి.రామిరెడ్డి, కృష్ణారెడ్డి ,గాడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ ఆసుపత్రిలో కార్మికుల ధర్నా





*పాల్వంచ, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*

పాల్వంచలోని కొత్తగూడెం ధర్మల్ పవర్ స్టేషన్ 5,6 దశలలో జేపీఎ గా విధులు నిర్వహిస్తున్న పద్మారావుకు మంగళవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో చాతిలో నొప్పి రావడంతో తన సహచర కార్మికులు హుటాహుటీనా కేటీపీఎస్ ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆ ఆసుపత్రిలో వైద్యులు ఏ రూమ్ లో ఉన్నారో తెలియక కంగారుపడి డ్యూటీలో ఉన్న డాక్టర్ ఉన్న రూముకి వెళ్లిన పేషెంట్ సహచరులకు చేదు అనుభవం ఎదురైంది. విధుల్లో ఉన్న వైద్యురాలు వారిపై దురుసుగా మాట్లాడడమే కాకుండా మీరు నా రూమ్ కి ఎందుకు వచ్చారు, వచ్చినందుకు పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని, మిమ్మల్ని సస్పెండ్ చేపిస్తానని అవమానకరంగా మాట్లాడిందని ఆరోపిస్తూ కార్మికులు ఆసుపత్రి వద్ద ధర్నాకు దిగారు. ప్రాణపాయస్థితిలో ఉన్న కార్మికుడిని వైద్యం కోసం తీసుకొస్తే తమపైనే ఇలా దురుసుగా మాట్లాడటం బాధాకరమని, అందుకు బాధ్యురాలైన వైద్యురాలని ఇక్కడి నుంచి బదిలీ చేయాలని కార్మికులు కోరారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉండాలని కోరుతూ కార్మికులంతా ఏకమై ధర్నాకు దిగారు. సమస్య కొలిక్కి రాకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న 5,6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ రావు అక్కడికి చేరుకుని చర్చలు జరిపినప్పటికీ మొదట కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు దిగి రాక పోవడంతో ఆందోళన ఉదృతమైంది. పలుమార్లు చర్చలు జరిపిన సీఈ ప్రభాకర్ రావు సమస్య కొలిక్కి తీసుకురావడంతో కార్మికులు ఆందోళన విరమించారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని పొంగులేటికి వినతిపత్రం అందజేత



*బూర్గంపాడు, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*

బూర్గంపాడు మండలం సారపాకలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడంజరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పేరాల శ్రీనివాసరావు చంద్రయ్య జగ్గయ్య ముత్తయ్య శ్రీరాంపురం ఎస్టీ కాలనీ నివాసులు తదితరులున్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు సత్కారం

*భద్రాచలం, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి అనునిత్యం విరాళాల రూపంలో సహకారం అందిస్తూ ఆలయ అభివృద్ధికి పాటుపడుతున్న దాతలకు ఆలయ ఈవో రమాదేవి మంగళవారం ఘనసత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో దాతలకు సత్కార కార్యక్రమం ఏర్పాటు చేసి దాతలందరినీ ఒకచోటకు చేర్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుక్షణం ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ దాతలందరూ తమకు తోచిన విధంగా విరాళాలు, బహుమతుల రూపంలో నగదు, బంగారు ఆభరణాలతో పాటు గోదానం రూపంలో, ఆలయ ఫర్నిచర్ తదితర వాటికి సహకారం అందించిన వారందరినీ సన్మానించి దేవస్థానం తరపున వారికి శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు అందించి ఆత్మీయగౌరవాన్ని అందించారు. ఆలయ అభివృద్ధికి మున్ముందు దాతల సహకారంతో ఎంతో అవసరమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# కంపెనీ స్థాయి క్రీడలు ప్రారంభం





**ఇల్లందు, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక వైసిఓఎ క్లబ్, సింగరేణి స్కూల్ గ్రౌండ్ నందు కంపెనీ స్థాయి బాస్కెట్ బాల్, లాన్ టెన్నిస్ క్రీడా పోటీలను ఏరియా జియం జాన్ ఆనంద్ ప్రారంభించారు. ఒలంపిక్ జెండాను ఎగరవేసి 6 రీజియన్ నుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా ఉద్యోగుల పని ఒత్తిడిని దృష్టిలో ఉంచుకొని వారికి మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు ఏ ఇతర కంపెనీలలో లేని విధంగా సింగరేణి సంస్థ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. కంపెనీ కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని తమ తమ క్రీడలలో సత్తా చాటి కంపెనీ పేరు ప్రతిష్టలు నిలపాలని ఆకాంక్షించారు. ఈ కంపెనీ స్థాయి పోటీలలో సింగరేణి వ్యాప్తంగా మొత్తం (6) రీజియన్ లెవల్ లో ఎంపికైన క్రీడాకారులు రావడం జరిగింది. ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులు కోల్ ఇండియా లెవెల్ లో జరిగే లాన్ టెన్నిస్ పోటీలకు పంపుతామని పేర్కొన్నారు. కోల్ ఇండియా లెవెల్ లో రాణించి సింగరేణి ప్రతిభ చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, డిజిఎం (పర్సనల్) జివి. మోహన్ రావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ అసిస్టెంట్ సుపర్వైజర్ పార్స శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ సాయి స్వరూప్, అజయ్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ రమేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు నివారణ టీకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం



**భద్రాచలం, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి**

భద్రాచలం పశువైద్య కార్యాలయం ఆవరణలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్యాధికారి పురంధర్తో కలిసి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుంచి నవంబర్ 14వ తేదీవరకు నెలరోజుల పాటు పశువైద్య సిబ్బంది గ్రామాల్లో ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేస్తారని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా పశువైద్యాధికారి పురంధర్ రైతులకు గాలికుంటు వ్యాధి లక్షణాలను వివరించి టీకాలు పశువులకు ఎలా వేయించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన జెకె 5 ఓసి ఏర్పాటుకు అటవీశాఖ సూత్రపాయ అనుమతి




**ఇల్లందు, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా నూతన జెకె 5 ఓసి ఏర్పాటుకు అటవీశాఖ సూత్రపాయ అనుమతి రావడం జరిగిందని ఏరియా జియం జాన్ ఆనంద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇల్లందు ఏరియాలోని జెకె5 ఓసి, 21 ఇంక్లైన్ గనిని కలుపుతూ ఏర్పడబోయే నూతన జెకె బొగ్గు గని ఏర్పాటుకు సంబంధించిన 151.85 హెక్టర్ల అటవీ భూమి వాడకానికి సూత్రప్రాయంగా అనుమతినిస్తూ కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ ఉత్తర్వులు జారీచేశారని పేర్కొన్నారు. ఈ నూతన ఓసి ఏర్పాటైతే ఉద్యోగులు స్థానచలనం లేకుండా ఇల్లందు ఏరియాలోనే పనిచేసే అవకాశం ఉంటుందని, ఈ నూతన గని కాలపరిమితి 12 సంవత్సరాలకు పైబడి ఉండనున్నట్లు తెలిపారు. ఈగని ద్వారా ఇల్లందు ఏరియాకు పూర్వవైభవం రావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## రెవెన్యూ శాఖ మంత్రికి ఘన సన్మానం



**టేకులపల్లి, అక్టోబర్15, ప్రజాజ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం టేకులపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్డి నాయక్, బోడ మంగీలాల్ నాయక్, మాజీ సర్పంచ్ సరిత, మధు రెడ్డి, సామినేని సాయి, రేఖ శివాజీ, వనమా కిరణ్, గుడిపూడి కృష్ణయ్య, బానోత్ సక్రు నాయక్, శ్రీకాంత్, నగేష్, బానోత్ బద్రు నాయక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం చొరవతో రోడ్డు మరమ్మతులకు శ్రీకారం



**బూర్గంపాడు, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి**

బూర్గంపహాడ్ పంచాయతీ పరిధిలోని రైస్ మిల్ సెంటర్ ప్రధాన కూడలి నందు గత కొంతకాలంగా ప్రయాణికులు, స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బందులను అదిగమించేందుకై స్థానిక శాసనసభ్యులు, పాయం వెంకటేశ్వర్లు చొరవతో నేడు తాత్కాలికంగా మరమ్మతులు చేయించడంపట్ల, అలాగే త్వరలోనే శాశ్వత పరిష్కారం దక్కేలా కొత్తరోడ్ నిర్మాణం మార్గాన్ని మంజూరయ్యేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ప్రయాణికులు మరియు స్థానిక ప్రజలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భజన సతీష్ భజన ప్రసాద్ డేగల ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాకు న్యాయం చేయండి




**టేకులపల్లి, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:**

మత్స్య సొసైటీ సభ్యుడిగా అన్ని అర్హతలున్నా కాని అధ్యక్షుడి వలన తనను బేతంపూడి మత్స్యశాఖ సొసైటీలో సభ్యుడిగా చేరనీయకుండా అన్యాయం చేస్తున్నారు కోడెం బాల కృష్ణ ఆరోపించారు. మంగళవారం టేకులపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో రోళ్లపాడు గ్రామానికి చెందిన వ్యక్తి కోడెం బాలకృష్ణ మాట్లాడుతూ గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం బేతంపూడి ప్రాజెక్టులో తనను సభ్యుడిగా తీసుకోవడంలేదని ఆయన ఆరోపించారు. 2023లో ప్రభుత్వంచే శిక్షణ పొందినప్పటికీ తనను చేపల సొసైటీలో సభ్యుడుగా తీసుకోవడంలేదని నావద్ద డబ్బులు లేనందున సొసైటీలో సభ్యుడిగా తీసుకోవడం లేదని ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా బేతంపూడి ప్రాజెక్టు పరిధి మత్స్యకారుల సొసైటీలో ఉండి వారితో పాటు శిక్షణ పొందినప్పటికీ సొసైటీ అధ్యక్షుడు చీమల రామయ్య ఉద్దేశ్యపూర్వకంగానే తనను సభ్యునిగా తీసుకోవడంలేదని, అలాగే సొసైటీ సభ్యుల ద్వారా తనపై అనేక కేసులు పెట్టించాడని తెలిపాడు. దీనిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసినందుకు సొసైటీ అధ్యక్షుడు కక్ష్యపూరితంగా తనను సొసైటీలో కలవనీయడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. దీనిపై ఉన్నతాధికారులు చొరవ తీసుకొని నాకు న్యాయం చేయాలని విలేకరుల సమావేశంలో గోడను వెల్లడించాడు.

# రెండు వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

**పాల్వంచ, అక్టోబర్ 15, ప్రజాజ్యోతి:**

రెండు వేర్వేరు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం పాల్వంచ మండల పరిధి ఇందిరా కాలనీలో చోటు చేసుకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇద్దరు యువకులు ఇందిరా కాలనీ వద్ద బైక్ మీద వెళుతూ డివైడర్ ని ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా ఇంకొకరు ఆస్పత్రిలో మృతి చెందాడు. ఈ ప్రమాదంలో బూర్గంపహాడ్ మండలం బుడ్డగూడెం గ్రామానికి చెందిన సోడే నరేష్ (35), సోడే రవి (26) లు మృతి చెందారు. ఈ ప్రమాదం జరిగిన గంట వ్యవధిలోనే అదే ఇందిరా కాలనీలో ఆర్టీసీ బస్సు ఢీకొని నాగరాజు (50) మృతి చెందాడు. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.







